క్లుప్తంగా

29న అవార్డుల ప్రదానోత్సవం

నిజాంపేట్: విశ్వగురు వరల్డ్ రికార్డ్స్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద ఇండియన్ ఐకాన్ అవార్డులు–2023 ప్రదానం చేయనున్నారు. కూకట్‌పల్లి రామాలయం సమీపంలోని భారత్ వికాస్ పరిషత్ కార్యాలయ భవనంలో ఈనెల 29న మధ్యాహ్నం 2.30 గంటలకు ఈ కార్యక్రమం ప్రారంభమవుతుందని, వివిధ రంగాల్లో ప్రతిభావంతులకు ఈ అవార్డులు అందజేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రిటైర్డ్ అడిషనల్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ వి.వి.లక్ష్మినారాయణ హాజరు కానున్నారు.

నేటితో చిత్తారమ్మ జాతర ముగింపు

ఆలయ ఛైర్మన్ కూన అంతయ్యగౌడ్



సుభాష్‌నగర్: గాజులరామారంలో వారం రోజుల నుంచి జరుగుతున్న శ్రీచిత్తారమ్మదేవి జాతర నేటితో ముగియనుందని ఆలయ కమిటీ చైర్మన్ కూన అంతయ్యగౌడ్ పేర్కొన్నారు. శనివారం ఉదయం 11గంటలకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఈ కార్యక్రమానికి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై పాల్గొనాలని తెలిపారు. అందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని వెల్లడించారు.

అక్షరాభ్యాసం



సుభాష్‌నగర్: వసంత పంచమిని పురస్కరించుకుని గురువారం అమ్మవార్ల ఆలయాలు, పాఠశాలల్లో చిన్నారులకు అక్షరాభ్యాసం నిర్వహించారు. గాజులరామారంలోని శ్రీనిధి గ్లోబల్ హైస్కూల్‌లో నిర్వహించిన సామూహిక అక్షరాభ్యాసంలో పెద్ద సంఖ్యలో చిన్నారులు పాల్గొన్నారు.

నివాళి



గోకరాజు రంగరాజు విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న జంధ్యాల నారాయణమూర్తి

నిజాంపేట్: నిజాంపేట్‌లోని గోకరాజు రంగరాజు ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం కళాశాల వ్యవస్థాపకుడు గోకరాజు రంగరాజు జయంతిని ఘనంగా నిర్వహించారు. కళాశాల డైరెక్టర్ జంధ్యాల నారాయణమూర్తి ఆయన కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌సీటీపీ ప్లాంట్ రెండో గేట్ ప్రారంభం



గేట్‌ను ప్రారంభిస్తున్న రాంకీ ఆపరేషనల్ హెడ్ వల్లూరి సత్య, జోనల్ హెడ్ రామకృష్ణారెడ్డి

జగద్గిరిగుట్ట: జగద్గిరిగుట్ట–హెచ్ఎంటీ పైపులైన్ రోడ్డులో రాంకీ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎస్‌సీటీపీ ప్లాంట్ రెండో గేట్‌ను గురువారం ప్రారంభించారు. రాంకీ ఆపరేషనల్ హెడ్ వల్లూరి సత్య, జోనల్ హెడ్ రామకృష్ణారెడ్డి ముఖ్యఅతిథులుగా హాజరై గేటును అందుబాటులోకి తెచ్చారు. ఒకే గేటు గుండా ఎంట్రీ, ఎగ్జిట్ ఉండటంతో భారీ వాహనాల వచ్చే సమయంలో చెత్త సేకరణ ఆటోలు రాకపోకలకు సాగించేందుకు ఇబ్బందికరంగా మారడంతో ఈ రెండో గేటును అందుబాటులోకి తీసుకువచ్చారు.

వండర్ బుక్ అవార్డుల ప్రదానోత్సవం



రంగారెడ్డినగర్: చింతల్ మాణిక్యనగర్‌కు చెందిన డీలీ వరల్డ్ స్కూల్ చైర్మన్ డాక్టర్ నల్లపాటి వెంకటేశ్వరరావు, ప్రెసిడెంట్ రాజేశ్వరిలు ఇంటర్నేషనల్ వండర్ బుక్ అవార్డును అందుకున్నారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం ఒకేరోజు పర్యావరణ పరిరక్షణలో భాగంగా 17,789 విత్తన జెండాలను పంపిణీ చేశారు. అందుకు గాను వండర్ బుక్ అవార్డ్స్ ప్రతినిధి బింగి నరేందర్‌గౌడ్ వారికి అవార్డును అందజేశారు.



గాజులరామారం సర్కిల్ కార్యాలయంలో జరిగిన వేడుకల్లో ఎమ్మెల్యే వివేకానంద్, ఉప కమిషనర్లు మంగతాయారు, ప్రశాంతి



జెండా ఎగురవేసిన టీఆర్ఎస్‌కేవీ రాష్ట్ర నాయకుడు చింతల నాగరాజు..



కొంపల్లిలో జెండా వందనం చేస్తున్న మాజీ సర్పంచ్ జెమ్మి నాగమణి దేవేందర్



పేట్‌బషీరాబాద్ ప్రభుత్వ పాఠశాలలో జెండా ఎగురవేసిన బీజేపీ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరతసింహారెడ్డి

ఘనంగా గణతంత్ర దినోత్సవం

గణతంత్ర దినోత్సవాన్ని ఆదివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలో ఘనంగా నిర్వహించారు. పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు, వివిధ సంఘాల ఆధ్వర్యంలో జాతీయ జెండాలను ఎగురవేసి వందనం చేశారు. ఈ సందర్భంగా జాతీయ గీతాన్ని ఆలపించి భారత్ మాతాకి జై అంటూ నినాదాలు చేశారు. – కుత్బుల్లాపూర్



ఎల్లమ్మబండ ఆర్యవైశ్య సంఘం కార్యాలయంలో అధ్యక్షుడు శ్రీనివాసగుప్తా, ఫౌండర్ పుల్లయ్యగుప్తా



ఎస్ఆర్‌నాయక్‌నగర్ సత్యవాణి హైస్కూల్‌లో జాతీయ జెండా ఎగురవేసిన జీడిమెట్ల ఇన్‌స్పెక్టర్ పవన్



నందానగర్ కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో విద్యార్థుల ప్రదర్శన



జెండా ఎగురవేస్తున్న టీఆర్ఎస్‌కేవీ రాష్ట్ర నేత ముద్దాపురం మదన్‌గౌడ్



కుత్బుల్లాపూర్ ప్రెస్‌క్లబ్ ఆవరణలో..



మగ్దూమ్‌నగర్ సాయివిద్యానికేతన్ హైస్కూల్‌లో..



వైఎస్సార్ టీపీ జిల్లా అధ్యక్షుడు సురేష్‌రెడ్డి జెండా ఆవిష్కరించి వందనం చేస్తూ..



కుత్బుల్లాపూర్ మండల విశ్వకర్మ సంఘం అధ్యక్షుడు కంగోజ బాలబ్రహ్మచారి ఆధ్వర్యంలో..



ప్రగతిభవన్‌లో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు



నిజాంపేట్ కార్పొరేషన్ కార్యాలయంలో మేయర్ నీలారెడ్డి తదితరులు



టీవీఆర్ మోడల్ హైస్కూల్‌లో విద్యార్థుల ప్రదర్శన..



నిజాంపేట్ రవీంద్రభారతి స్కూల్‌లో..



దూలపల్లి పీఏసీఎస్ వద్ద జాతీయ జెండాను ఎగురవేస్తున్న చైర్మన్ గరిసె నరేందర్‌రాజు



గాజులరామారం శ్రీనిధి గ్లోబల్ స్కూల్‌లో జెండా ఎగురవేస్తున్న ప్రిన్సిపల్ శ్రీదేవి



మేడ్చల్ జిల్లా ఆర్టీఏ కార్యాలయం వద్ద జెండాను ఎగురవేస్తున్న జిల్లా రవాణా అధికారి కిషన్



ప్రగతినగర్ పాఠశాలలో విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న ఎల్‌సీటీ చైర్మన్ ప్రశాంత్‌కుమార్



దుండిగల్ మున్సిపల్ కార్యాలయంలో జెండాను ఎగురవేస్తున్న చైర్‌పర్సన్ కృష్ణవేణి



మీనాక్షి ఎస్టేట్స్‌లో జాతీయ జెండాను ఎగురవేస్తున్న సంక్షేమ సంఘం నాయకులు

ఉత్తమ అవార్డులు

కుత్బుల్లాపూర్: గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం మేడ్చల్ కలెక్టరేట్‌లో జరిగిన కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా రవాణాశాఖ అధికారులకు జిల్లా కలెక్టర్ హరీష్ ఉత్తమ అవార్డులు అందజేశారు. అవార్డులు అందుకున్న అధికారులు ప్రదీప్, రామకృష్ణ, ఆర్తి రాణి, ప్రణయ, గణేష్, ఆంజనేయులు తదితరులను జిల్లా రవాణా అధికారి కిషన్ ప్రత్యేకంగా అభినందించారు.



ప్రతిభా పురస్కారాలు



కుత్బుల్లాపూర్: మేడ్చల్ జిల్లా ఎక్సైజ్ డివిజన్ పరిధిలో పని చేస్తున్న సిబ్బంది రిపబ్లిక్ డేను పురస్కరించుకుని ప్రతిభా పురస్కారాలు అందుకున్నారు. బుధవారం మేడ్చల్ జిల్లా కలెక్టర్ హరీష్ డీటీఎఫ్ ఎస్ఐ ఎండీ.సలీమ్, మేడ్చల్ కార్యాలయ జూనియర్ అసిస్టెంట్ భరత్‌కుమార్, మేడ్చల్ ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్ హెడ్‌కానిస్టేబుల్ చంద్రయ్య, బాలానగర్ ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్ కానిస్టేబుల్ సురేందర్‌లకు ప్రశంస పత్రాలను అందజేయగా మేడ్చల్ జిల్లా ఎక్సైజ్ సూపరిండెంట్ విజయ్‌భాస్కర్ వారిని అభినందించారు.



అంగరంగ వైభవంగా స్వామివారి కల్యాణం

జగద్గిరిగుట్ట: జగద్గిరిగుట్ట శ్రీలక్ష్మీవేంకటేశ్వరస్వామి ఆలయ 52వ బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం స్వామివారి తిరు కల్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. ఉదయం 8గంటలకు అభిషేకం, 9.30 గంటలకు హోమం, 10.30 గంటలకు ధ్వజారోహణ, మధ్యాహ్నం 12.30 గంటలకు వేద పండితుల మంత్రోచ్చనల మధ్య స్వామి వారి కల్యాణం నిర్వహించారు. ఆలయ ఈవో కృష్ణామాచార్యులు స్వామి వారికి పట్టువస్త్రాలు, తలంబ్రాలను ప్రభుత్వం తరపున అందజేశారు. ఎమ్మెల్యే వివేకానంద్, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, కార్పొరేటర్లు జగన్, మంత్రి సత్యనారాయణ, రావుల శేషగిరి తదితరులు స్వామివారిని దర్శించుకున్నారు. సోమవారం సాయంత్రం 4గంటలకు స్వామివారి పల్లకీ సేవ ఉంటుందని ఆలయ అధికారులు తెలిపారు.



తిరు కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు





బ్రహ్మోత్సవాలకు హాజరైన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు

విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం

సుభాష్‌నగర్: గాజులరామారం డివిజన్ పరిధి రావి నారాయణరెడ్డి ఈస్ట్ కాలనీలో గురువారం శ్రీవర సిద్ధి వినాయకస్వామి ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజల్లో ఎమ్మెల్యే వివేకానంద్ పాల్గొన్నారు. అనంతరం మహదేవపురంలోని శ్రీమాతా యోగాన్నపూర్ణేశ్వరి ఆలయ వార్షికోత్సవంలో ఎమ్మెల్యే హాజరయ్యారు. బీఆర్ఎస్ మాజీ ప్రజాప్రతినిధులు, స్థానిక అసోసియేషన్ల సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

మొక్కలకు నీళ్లు పోస్తూ..

బాల్కనీ నుంచి పడి వ్యక్తి మృతి



ఆకుల వెంకటేష్ (ఫైల్)

నిజాంపేట్: అపార్ట్‌మెంట్ బాల్కనీలో మొక్కలకు నీళ్లు పోస్తుండగా ప్రమాదవశాత్తు భవనం మీది నుండి కిందకు పడి ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన బాచుపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆంధ్రప్రదేశ్ బాపట్ల ప్రాంతానికి చెందిన ఆకుల వెంకటేష్ (36) కువైట్‌లో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తున్నాడు. వెంకటేష్ ఒక్కటే కువైట్‌లో ఉంటుండగా భార్య, కుమారుడు, అత్త రాధికతో కలిసి నిజాంపేట్‌లోని ఆదిత్యలాగూన్‌లోని 5వ ఫ్లోర్‌లోని తమ సొంత ఫ్లాట్‌లో ఉంటున్నారు. సెలవుల నేపథ్యంలో ఈనెల 25న నిజాంపేట్‌కు వచ్చిన వెంకటేష్ సాయంత్రం 4.30 గంటల సమయంలో బాల్కనీలోని మొక్కలకు నీళ్లు పోస్తున్నాడు. కొద్ది సేపటి తరువాత బయటకు వెళ్దామని భార్య కృష్ణశ్రావణి భర్తను పిలవగా ఎంతకీ పలకలేదు. దీంతో బాల్కనీలోకి వచ్చి చూడగా భర్త కనిపించలేదు. దీంతో అనుమానం వచ్చిన బాల్కనీలో నుంచి కిందకు చూడగా తీవ్ర గాయాలతో భర్త వెంకటేష్ కనిపించాడు. దీంతో వెంటనే అతన్ని బాచుపల్లిలోని ఎస్ఎల్‌జీ ఆస్పత్రికి తరలించగా సాయంత్రం 6 గంటల ప్రాంతంలో మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. మృతుడి కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు గురువారం పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

పరిశ్రమల స్థాపనకు విద్యార్థులు కృషి చేయాలి

కుత్బుల్లాపూర్: కొంపల్లిలోని శివశివాని ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్‌లో రెండు రోజుల పాటు జరిగిన సమన్వయ్ గురువారం ముగిసింది. ఈ కార్యక్రమానికి ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంక్ వైస్ ప్రెసిడెంట్, రిజనల్ హెడ్ ఆపరేషన్స్ రామకృష్ణ శాస్త్రి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థులు అవకాశాల కోసం ఎదురు చూడకుండా సొంతంగా పరిశ్రమలను స్థాపించేందుకు కృషి చేయాలన్నారు. విశిష్ట అతిథిగా హాజరైన మ్యూజికల్ డైరెక్టర్ పాల్గుణి మాట్లాడుతూ... తాను జర్నలిస్టుగా వృత్తిని మొదలు పెట్టి మ్యూజిక్ మీద ఉన్న మక్కువతో సినీ ఇండస్ట్రీలోకి అడుగు పెట్టానని అన్నారు. నాటు.. నాటు.. పాటకు కాలిఫోర్నియాలో జరిగిన గోల్డెన్ గ్లోబ్ అవార్డు రావడం సంతోషంగా ఉందన్నారు.

- ఈ సందర్భంగా శ్రేష్ఠ ది యంగ్ మేనేజర్‌గా ఎన్నికైన ఐసీబీఎం ఎస్‌బీఈ కళాశాలకు చెందిన విద్యార్థి ఎలక్ట్రిక్ బైక్ గెలుచుకున్నాడు. అదే విధంగా సర్తాజ్ ఆఫ్ సమన్వయ్ ట్రోఫీని ఐసీబీఎం ఎస్‌బీఈ కళాశాల విద్యార్థులు దక్కించుకున్నారు. ఈ సమన్వయ్‌లో 200 కళాశాలలకు చెందిన 1500 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్లేబ్యాక్ సింగర్ అతిథి భవరాజు, కళాశాల ప్రెసిడెంట్ ఆర్వీ సంపతి, వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ శైలేష్ సంపతి, అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ దీపిక సంపతి, డైరెక్టర్ డాక్టర్ ఎస్.వి.రమణారావు, సమన్వయ్ కో.ఆర్డినేటర్లు తిరుమల్‌రెడ్డి, బాలాంజిరెడ్డి, విద్యార్థులు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.



శ్రేష్ఠ ది యంగ్ మేనేజర్‌గా ఎన్నికైన విద్యార్థికి బైక్ తాళాన్ని అందజేస్తున్న కళాశాల యాజమాన్యం

